క్లుప్తంగా

వంట సామగ్రి వితరణ



వంట సామగ్రిని అందజేస్తున్న మధుబాబు

పాతపట్నం: పాతపట్నం నీలమణిదుర్గ అమ్మవారి ఆలయంలో అన్న ప్రసాదం తయారు చేయడానికి వంట సామగ్రిని కాగువాడ గ్రామానికి చెందిన గణపతి మధుబాబు, యామిని దంపతులు గురువారం అందజేశారని ఆలయ చైర్మన్ నూలు ఈశ్వరరావు తెలిపారు. రూ.32 వేల విలువ చేసే వంట సామగ్రిని అందజేశారన్నారు. ఈఓ టి.వాసుదేవరావు, ఆలయ ధర్మకర్తలు నేతాజీ, కృష్ణారావు, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

బోరు ఏర్పాటు



బోరు తవ్వకాన్ని పర్యవేక్షిస్తున్న ప్రజాప్రతినిధులు

బూర్జ: మండలంలో గల ఉప్పినివలస పంచాయతీ జంగాలపేట గ్రామంలో ఇంటింటికీ తాగునీటి కుళాయిల కోసం వైస్ ఎంపీపీ కరణం కృష్ణమూర్తినాయుడు ఆధ్వర్యంలో గురువారం బోరు తీయించారు. జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా గ్రామంలో కుళాయిల ఏర్పాటు చేస్తున్నారు. గ్రామ ఉప సర్పంచ్ కరణం అనిల్‌నాయుడు, సచివాలయ కన్వీనర్ సిరిపురం శ్రీను, వైఎస్సార్‌సీపీ నాయకుడు తులగాపు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ అధ్యక్షుడిగా రమణమూర్తి



రమణమూర్తికి అభినందనలు తెలుపుతున్న ఉద్యోగులు, నాయకులు

పొందూరు: పొందూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) అధ్యక్షుడిగా కొంచాడ రమణమూర్తి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయనకు ప్రభుత్వం మరో ఆరు నెలలపాటు పొడిగిస్తూ జీఓను జారీ చేసింది. పాలకవర్గ సభ్యులుగా బొమ్మాళి శేషగిరిరావు, గూనాన కృష్ణను నియమించారు. బాధ్యతలు చేపట్టిన పాలకవర్గానికి పీఏసీఎస్ సీఈఓ ఎర్నేని పాపినాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, తదితరులు అభినందనలు తెలిపారు.

విద్యా రంగానికి పెద్దపీట

ఆమదాలవలస రూరల్: విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తోందని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలో తొగరాం గ్రామంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్లానింగ్ డెవలప్‌మెంట్ కమిటీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కమిటీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గంలో వ్యవసాయ పాలిటెక్నిక్, వెటర్నరీ పాలిటెక్నిక్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, మహిళా జూనియర్ కళాశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులకు అన్ని రకాల చదువులు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, ప్రిన్సిపాల్ ఎం.సత్యనారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

5న మండల సమావేశం

పాతపట్నం: మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 5వ తేదీ ఉదయం పది గంటలకు ఎంపీపీ దొర సావిత్రమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీడీఓ పి.జయంత్ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల అధికారులు పూర్తిసమాచారంతో సమావేశానికి హాజరుకావాలన్నారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొనాలని కోరారు.

పరామర్శ



ప్రహల్లాద పల్లాయ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: మండలంలోని బూరగాం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు ప్రహల్లాద పుల్లాయ్ ఇటీవల గుండె ఆపరేషన్ చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి పరామర్శ గురువారం రాత్రి బూరగాం వెళ్లి పరామర్శ చేశారు. అతని భార్య సర్పంచ్ బిజిలి పుల్లాయ్‌తో మాట్లాడారు. సచివాలయ మండల కన్వీనర్ సూర్యం, పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గురాడి అప్పన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు దొర పార్వతీశం, పనుకు మోహన్, కర్రి లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

ప్రజల వద్దకే పాలన



ఆమదాలవలస రూరల్: పొన్నాంపేటలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలకు విశేష స్పందన

ఆమదాలవలస రూరల్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రజల వద్దకే పరిపాలన అందుతోందని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని పొన్నాంపేట, చెవ్వాకులపేట గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలందరూ సంతృప్తిగా ఉన్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేయడంతోపాటు పాదయాత్రలో తెలుసుకున్న సమస్యలను విడతలు వారిగా పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమన్నారు. అర్హత ఉండి పథకాలు రాని ఉంటే ఆరా తీసి అక్కడిక్కడే సమస్యలు పరిష్కరించారు. రాజకీయాలకు అతీతతంగా అర్హత ఉన్న ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చల్లా ఉష, ఎంపీటీసీ కొల్లి యమున, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ చల్లా సింహాచలం, మాజీ ఎంపీటీసీ రౌతు శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మండల నారాయణరావు, ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, ఏఓ మెట్ట మోహన్‌రావు, ఎలక్ట్రికల్ రూరల్ ఏఈ బి.రవికుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ చంద్రమౌళి, ఇన్‌చార్జి ఏపీఓ రాము, పంచాయతీ కార్యదర్శి పి.రమణమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హామీలన్నీ అమలు చేశాం..

నరసన్నపేట: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, మ్యానిఫెస్టో అమలు చేయడంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశ చరిత్రలో మొదటి స్థానంలో ఉన్నారని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. నరసన్నపేట పంచాయతీ పరిధి బండి, సెగిడి, తెలగ వీధుల్లో గురువారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకుని, ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 98 శాతం మేర హామీలు అమలు చేశామన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో అయితే ఏ పథకం అందాలన్నా సిఫార్సులు, జన్మభూమి కమిటీల అనుమతి అవసరం ఉండేదని, ఇప్పుడు అర్హత ఉంటే చాలన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలకూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రజలందరూ ప్రభుత్వాన్ని, సీఎం జగన్‌ను ఆదరించాలన్నారు. బండి వీధిలో రోడ్లు, ఇంటింటికీ కుళాయిలు వేయించాలని ఎమ్మెల్యేను స్థానికులు కోరారు. ఈ సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాగోటి రాజారావు, ముద్దాడ అప్పలనాయుడు, పి.కృష్ణ ప్రసాద్, పి.సాయి ప్రసాద్, తంగుడు జోగారావు, సదాశివుని కృష్ణ, గణగళ్ల శ్రీను, చీపురు సైలజ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆరో వార్డులో..

నరసన్నపేట పంచాయతీ పరిధి ఆరో వార్డు బర్మా కాలనీ, పచారీనగర్, హనుమాన్‌నగర్, శ్రీరామనగర్‌లో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీపీ ఆరంగి మురళి, సర్పంచ్ బూరల్లి శంకర్ గురువారం తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.



నరసన్నపేట: బండి వీధిలో సంక్షేమ పథకాలు బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

సంపూర్ణ పోషణ.. ఆరోగ్యానికి రక్షణ



ఎమ్మెల్యే రెడ్డి శాంతి, పాతపట్నం

ఎల్.ఎన్.పేట: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సంపూర్ణ పోషకాలతో కూడిన పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అందిస్తోందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాలతో పాటు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ కార్యక్రమాన్ని సీఎం జగన్‌మోహన్ రెడ్డి మహిళల కోసం చేపట్టారన్నారు. ఈ కిట్‌లో బియ్యం (3 కిలోలు), గోదుమ పిండి (2 కిలోలు), రాగి పిండి (కిలో), బెల్లం, పల్లీ చెక్కీలు, ఖర్జూరం అర కిలోలు చొప్పున, కంది పప్పు (కిలో), 25 గుడ్లు, 5 లీటర్ల పాలు, అరకిలో అయిల్ ఉన్నాయన్నారు. పాతపట్నం నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో 455 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయన్నారు. వీటి ద్వారా 7 నెలల నుంచి 3 ఏళ్ల వయసు గల పిల్లలు 7,062 మంది, 3 నుంచి 6 ఏళ్ల మధ్య వయసు గల పిల్లలు 5,373 మంది, గర్భిణులు, బాలింతలు 2,956 మంది ఉన్నారు. వీరిలో 3 ఏళ్ల లోపు వయసు గల పిల్లలు, గర్భిణులు, బాలింతలకు ఇంటి వద్దకే పౌష్టికాహారాన్ని అందజేస్తున్నారని తెలిపారు. 3 నుంచి 6 ఏళ్ల మధ్య వయసు గల చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లోనే చదివించటంతోపాటు ఆహారాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

విశాఖ వెళ్లి పింఛన్ అందజేత



సరుబుజ్జిలి: పింఛన్ పంపిణీ చేస్తున్న వలంటీర్ స్వామినాయుడు



నరసన్నపేట: అచ్చాయమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ సంతోష్‌కుమార్ రెడ్డి

సరుబుజ్జిలి: మండలంలోని పురుషోత్తపురం గ్రామానికి చెందిన తమ్మినేని సన్యాసమ్మ అనారోగ్యంతో విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. గ్రామ వలంటీర్ దుంపల స్వామినాయుడు గురువారం ఆస్పత్రికి వెళ్లి వితంతు పింఛన్ అందజేశారు.

నరసన్నపేట: మండలంలోని లుకలాం గ్రామానికి చెందిన రెడ్డి అచ్చాయమ్మ అనారోగ్యంతో విశాఖలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. గ్రామ వలంటీర్ ఆకుల సంతోష్‌కుమార్ రెడ్డి విశాఖ వెళ్లి వితంతు పింఛన్ అందించారు.

వైఎస్సార్ సంపూర్ణ పోషణతో ఆరోగ్యం

గర్భిణులు, బాలింతల ఇంటికే పౌష్టికాహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల ద్వారా పంపిణీ చేస్తోంది. నరసన్నపేట, ఆమదాలవలస, పాతపట్నంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టుల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో లబ్ధిదారులకు గురువారం కిట్లు అందజేశారు. పోషణ కిట్లను సద్వినియోగం చేసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని ఆకాంక్షించారు.

– సాక్షి నెట్‌వర్క్



నరసన్నపేట: నరసన్నపేటలో జలుమూరు, సారవకోటకు చెందిన పోషణ కిట్ల పంపిణీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



ఆమదాలవలస రూరల్: తోటాడలో లబ్ధిదారులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ శారద



నరసన్నపేట: హడ్కో కాలనీలో పోషణ కిట్లు పంపిణీ చేస్తున్న పీడీ జయదేవి



సారవకోట: మండల కేంద్రంలో కిట్లు అందజేస్తున్న పీడీ జయదేవి



సరుబుజ్జిలి: కొండవలసలో కిట్లు అందజేస్తున్న బూర్జ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రత్నాంజలి

జగనన్న సురక్ష విజయవంతం

ఆమదాలవలస: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అన్ని వర్గాల ప్రజానీకానికి ఉత్తమ సేవలు అందాయని, ఈ కార్యక్రమం విజయవంతమైందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. ఆమదాలవలసలో గురువారం విలేకరులతో మాట్లాడారు. స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమాలకు అనుసంధానంగా ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించిందన్నారు. ఐదు వారాలపాటు ఈ కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవసరమైన 11 రకాల సేవలు ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు అహర్నిశలు కృషిచేసిన వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు, పార్టీ క్యాడర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



మాట్లాడుతున్న చిరంజీవినాగ్

తిరుమలలో విష్ణు సహస్రనామ పారాయణం



హరినామ పారాయణం నిర్వహిస్తున్న హరే శ్రీనివాస భక్త బృందం

నరసన్నపేట: తిరుమలలో నిర్వహించిన విష్ణు సహస్రనామ పారాయణంలో నరసన్నపేటకు చెందిన హరే శ్రీనివాస భక్త బృందం సభ్యులు 60 మంది పాల్గొన్నారు. ఆస్థాన మండపంలో ఒకటో తేదీన ఏర్పాటు చేసిన కచేరీలో పాల్గొన్నారు. కోలాటం, మాడ వీధుల్లో హనుమాన్ చాలీసా పారాయణంలోనూ పాల్గొన్నట్లు భక్త బృందం ప్రతినిధి వారణాశి సంతోషి తెలిపారు.

తెలుగు వెంకట అన్నమాచార్య సేవా ట్రస్టు వ్యవస్థాపకులు తాళ్లపాక స్వామిజీ , తెలుగు రాష్ట్రాలకు చెందిన సేవా ట్రస్టు డైరెక్టర్ సునీత ఆహ్వానం మేరకు వెళ్లామన్నారు.

వరి చేనుపై ఎలుకల దాడి



దబ్బపాడులో ఎలుకలు కొరికేసిన వరి పంట

ఎల్.ఎన్.పేట: మండలంలోని పలు గ్రామాల్లో వరి చేనుపై ఎలుకలు దాడి చేసి నష్ట పరుస్తున్నాయని ఆయా గ్రామాలకు చెందిన రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని దబ్బపాడు, సుమంతాపురం, కృష్ణాపురం, బరటాం, సిద్ధాంతం తదిర ప్రాంతాల్లో ఎలుకల దాడి ఎక్కువగా ఉందన్నారు. ఎలుకల నివారణ మందును అందరూ ఒకేసారి వాడితే ఫలితాలు సాధించవచ్చని ఏఓ పైడి లతశ్రీ అన్నారు.

పామాయిల్ పంటపై దృష్టి సారించాలి

బూర్జ: పామాయిల్ పంటపై రైతులు దృష్టి సారించాలని పెద్దపేట హార్టికల్చర్ రీసెర్చ్ ప్రధాన శాస్త్రవేత్త బీవీకే భగవాన్ అన్నారు. మండలంలో గల కాఖండ్యాం గ్రామంలో హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ వారు పామాయిల్ పెంపకం నిమిత్తం ఐదెకరాల విస్తీర్ణంలో గురువారం హెచ్‌ఓ హయంతి ఆధ్వర్యంలో ఫామాయిల్ మొక్కలు నాటారు. జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ కరణం కృష్ణమూర్తినాయుడు, రైతులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



మెళియాపుట్టి: మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ వెంకట్రామన్



నరసన్నపేట: రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న నరసన్నపేట ఆర్‌ఓ జయదేవి

నరసన్నపేట: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ చేస్తున్నామని నరసన్నపేట ఆర్‌ఓ జయదేవి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం నియోజకవర్గ స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ, టీడీపీ, బీజేపీ ప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు తీసుకున్నారు. ఓట్ల తొలగింపు విషయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు బీఎల్‌ఓలకు సహకరించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు సురంగి నర్సింగరావు, కణితి కృష్ణారావు, బొబ్బాది ఈశ్వరరావు, బీజేపీ ప్రతినిధి భాగ్యలక్ష్మి, కరుకోల రామారావు, డి.రాజకుమార్, నరసన్నపేట, జలుమూరు, సారవకోట తహసీల్దార్లు ఎ.సింహాచలం, సత్యం, హనుమంతురావు, నరసన్నపేట ఎలక్షన్ డీటీ శరత్ బాబు, పోలాకి డిప్యూటీ తహసీల్దార్ పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎల్.ఎన్.పేట/హిరమండలం/కొత్తూరు/మెళియాపుట్టి: ఓటర్ల జాబితా విచారణలో నిర్లక్ష్యంగా పనిచేసే బీఎల్‌ఓలపై చర్యలు తీసుకుంటామని పాతపట్నం నియోజకవర్గం ఆర్‌ఓ (రిటర్నింగ్ అధికారి), జెడ్పీ సీఈఓ రావాడ వెంకట్రామన్ హెచ్చరించారు. ఎల్.ఎన్.పేట మండల పరిషత్ సమావేశ మందిరం, హిరమండలం వైకేపీ (వెలుగు) కార్యాలయ సమావేశ మందిరం, కొత్తూరు తహసీల్దార్ కార్యాలయం, మెళియాపుట్టి తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్వోలు, రాజకీయ పార్టీల నాయకులతో గురువారం సమావేశమయ్యారు. ఈనెల 20వ తేదీనాటికి ఓటర్ల జాబితా సమగ్ర విచారణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. 2024 జనవరి 1వ తేదీ నాటికి 18 ఏళ్ల వయసు నిండిన వారికి ఓటు హక్కు కల్పించాలన్నారు. ఓటర్ల జాబితాలను రాజకీయ పార్టీల నాయకులకు అందజేసి వారితో చర్చించి తప్పులు లేని ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాలన్నారు. ఆయా మండలాల తహసీల్దార్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సర్వేకు సహకరించాలి

ఎల్.ఎన్.పేట: ఓటర్ల జాబితా సమగ్ర విచారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని స్థానిక తహసీల్దారు ఆర్.అప్పలరాజు అన్నారు. మండల కేంద్రంలోని ఓ కల్యాణ మండపంలో గురువారం రాజకీయ పార్టీల నాయకులు, పోలింగ్ కేంద్రాల ఏజెంట్లు, బీఎల్‌ఓలతో సమావేశమయ్యారు. అందరం కలిసి కట్టుగా పనిచేసి తప్పులు లేని ఓటర్ల జాబితాలను తయారు చేసుకుందామని పిలుపునిచ్చారు. డీటీ రషీద్ అహ్మద్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాతపట్నం: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల నిమిత్తం వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని విద్యుత్ శాఖ టెక్కలి ఏఈ వి.ఎ.రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 4వ తేదీ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పాతపట్నం , కొరసవాడ, కాగువాడ, తిడ్డిమి, చంగుడి, సరాలి, తిడ్డిమి, రంకిణి, బోరుభద్ర, బగదల, గురండి తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.

విద్యార్థినుల అదృశ్యంపై విచారణ



ఆరా తీస్తున్న సమగ్ర శిక్షా అధికారులు

బూర్జ: మండలంలో గల కొల్లివలస కేజీబీవీలో బుధవారం రాత్రి ఇద్దరు ఇంటర్ విద్యార్థినుల అదృశ్యంపై సమగ్ర శిక్షా సిబ్బంది గురువారం విద్యాలయానికి వెళ్లి విచారణ చేపట్టారు. బోధన, బోధనేతర సిబ్బంది, తోటి విద్యార్థులతో మాట్లాడారు. అలాగే తహసీల్దార్ ఎస్.రమణారావు విద్యాలయాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదృశ్యమైన విద్యార్థినులు హైదరాబాద్ చదువు నిమిత్తం వెళ్తున్నట్లు.. విశాఖపట్టణంలో ఉన్న ఓ విద్యార్థిని తండ్రికి ఖాజీపేట రైల్వే స్టేషన్ వద్ద అపరిచిత వ్యక్తి ఫోన్ నుంచి సమాచారం ఇచ్చినట్లు స్థానిక ఎస్ఐ బి.అశోక్‌బాబు తెలిపారు. ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ పి.జనార్దనరావు, జీసీడీఓ ఎస్.నీరజ, అసిస్టెంట్ ఐఈ ఎస్.అనురాధ, విద్యాలయం ఇన్‌చార్జి శాంతికుమారి, స్కూల్ కాంప్లెక్స్ చైర్‌పర్సన్ పి.వసంత, సచివాలయ మహిళా పోలీసు ఎ.చరణ్య ఉన్నారు.

ప్రతి ఇంటికీ రక్షితనీరు

- స్పీకర్ తమ్మినేని సీతారాం

సరుబుజ్జిలి: ప్రతీ ఇంటికి రక్షిత తాగునీటిని అందించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం తెలిపారు. మండలంలోని డకరవలస పంచాయతీ పరిధిలోని సుభద్రాపురం, సూర్యనారాయణపురంలో రూ.65 లక్షల నిధులు, కొత్తకోట పంచాయతీ నక్కలపేటలో రూ.48 లక్షలతో జల్ జీవన్ మిషన్ ద్వారా నిర్మించనున్న ఇంటింటికీ తాగునీటి కుళాయిల పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ సీఎం జగన్ తన సుదీర్ఘ పాదయాత్రలో తాగునీటి కోసం మహిళలు పడుతున్న కష్టాలను స్వయంగా చూసి ప్రతి ఇంటికీ తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వెల్లడించారు. ప్రజల సంక్షేమం కోసం తపన పడుతున్న సీఎం జగన్‌ను మరలా గెలిపించుకుంటే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మూడడ్ల రమణ, కొత్తకోట పీఏసీఎస్ చైర్మన్ కావిలాపు చంద్రశేఖర్, ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎడ్ల ఈశ్వరరావు, డకరవలస సర్పంచ సురవరపు తిరుపతిరావు, ధవళ సింహాద్రినాయుడు, మల్లికార్జునరావు పాల్గొన్నారు.



సూర్యనారాయణపురంలో కుళాయిల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం